సేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 9 అక్టోబర్ 2024
పేజీలు : 12

## నిర్లక్ష్యానికి గురవుతున్న ఓపెన్ జిమ్‌లు

- పట్టనట్లుగా వ్యవహరిస్తున్న నార్సింగి మున్సిపల్ అధికారులు
- లక్షల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని మండిపడుతున్న ప్రజలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

2 లో



# ప్రకృతికే అందం బతుకమ్మ



- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో ఘణంగా బతుకమ్మ వేడుకలు
- మహిళ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) ః ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబర మని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హజరై గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ, డిడబ్ల్యుఓ శాఖల అధికారుల అధ్వర్యం లో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమం నిర్వ హించారు. ఆ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగు లు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి బతుకమ్మలను తీసుకొచ్చిన బతుకమ్మలతో పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ లయబద్ధంగా కాలు కలిపి ఆడు తూ సందడి చేసి కలెక్టరేట్‌కు ప్రత్యేక శోభను తీసుకు వచ్చారు. జిల్లా కలెక్టర్

మిగతా 2లో

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

- మోడీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతోంది
- అందుకు నిదర్శనమే హర్యానా ఎన్నికల ఫలితాలు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్




రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : దేశ ప్రజల్లో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై విశ్వాసం పెరుగుతోందని, ఆయన సార థ్యంలోనే ఎన్డీయే ప్రభుత్వం చుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని హర్యానా ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయని, దానికి నిదర్శనమే

మిగతా 2లో

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకారం

- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సమగ్ర అభివృద్ధికై పనిచేస్తా
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎంపి కొండా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08) ః వేర్వేరు రాజకీయ పార్టీల ద్వారా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా, చేవెళ్ల ప్రాంత అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి సాగుతానని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల

మిగతా 2లో


# అప్పుడలా.. ఇప్పుడిలా..!

- అది అక్రమమని ముందు అడ్డుకోవాలన్నారు
- ఆ తరువాత అనుకూలంగా నివేదిక ఇచ్చారు
- ఫిర్యాదు చేశారు... ప్లేటు ఫిరాయించారు
- గందరగోళంగా ఇరిగేషన్ శాఖ అధికారుల తీరు

నిబంధనలకు విరుద్ధంగా ఏది జరిగినా అధికారులు వాటికి అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవడం సర్వసాదారణం. అయితే అక్కడ తప్పు జరుగుతుందని దానిని అడ్డుకోవాలని ఫిర్యాదు చేసిన అధికారులే కొంత కాలానికి ఎదుటి వారికి అనుకూలంగా నివేదిక ఇచ్చేశారు. అప్పుడు కొందరు వ్యక్తులు చేసిన పని తప్పుగా కనిపించిన అధికారులకు కాలక్రమేనా ఏ విదంగా ఒప్పుగా కనిపించిందోఅర్ధంకాని పరిస్థితి. అక్కడ నీటి పారుదల శాఖ అదికారులు ప్రవర్తిస్తున్న తీరు చూసి సర్వత్రా విమర్శలు వెల్లడవుతూనే ఉన్నాయి.



నీటి ప్రవాహానికి అడ్డుగా నిర్మాణాలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు (ఫైల్)



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & C.A.D. DEPARTMENT

FROM
Smt.E.Karunasri,M.Tech.,
Deputy Executive Engineer,
Irrigation Sub Division No.1,
Shadnagar.

TO
The Revenue Divisional Officer,
Shadnagar,
R.R.District.

Lr.No.DEE/SD1/FQNR/SDNR/Lingareddy Guda(V)/Encr/41 Dt:07-03-2023.

Madam,

Sub:- I&CADD – Irrigation Sub Division No.1, Shadnagar – Construction of Compound Wall across the Culverts,Encroaching the Canal & it's Buffer zone and levelling the land by pouring the soil beside Old Shadnagar Road near Red Rose Function hall, Lingareddy Guda(V), Farooqnagar(M), Rangareddy (D) – Removal of soil and compound wall –Request-Regarding

Ref: AEE,FQNR Lr.No. DEE/SD1/FQNR/SDNR/Lingareddy Guda(V) / Encr/ Dt: 09-03-2023 to MRO,Farooqnagar,RR District.

****

Vide reference cited, the AEE, Farooqnagar has informed that during the inspection of Linga Reddyguda(V),Farooqnagar(M), Ranga Reddy District it was observed that the Construction of Compound Wall across the Culvert and Encroaching the Canal & it's Buffer zone beside Old Shadnagar Road near Red Rose Function hall, (Long and Lat are 78°13' 04.02"E, 17° 5' 18.20"N & 78°12' 60.02"E, 17° 5' 15.10"N ) by the land owner. Also they are levelling land by pouring soil in the land due to which the flow of surplus water from Veeramoni cheruvu may be obstructed. Hence we have instructed them to stop the work.

In this regard, I also submit that even if any patta land falls under the FTL & Buffer zone of tanks, the private persons are neither allowed to take up any permanent constructions nor any kind of development activity.

According to the Irrigation Act 1357, Damaging/Alerting of any water body is highly objectionable.

As per the G.O 168 Dt:07.04.2012,No building /development activity shall be allowed in the bed of water bodies like river or Nala and in the Full Tank level(FTL) of any lake, Pond, Cheruvu or Kunta / Shikkam lands.

Hence, I kindly request you to depute the concerned officers to inspect the above site and take action on the encroachers as per law.

Encl: Site photos

10 MAR 2023

Yours faithfully,
Deputy Executive Engineer,
Irrigation Sub Division No.1,
Shadnagar.

అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు.

– షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 08) : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలోని లింగారెడ్డి గూడ గ్రామ శివారులోని సర్వే నెంబరు 27, 28, 29, 30లో గల భూమి చుట్టూ యజమాని పెద్ద ప్రహరీ గోడను ఏర్పాటు చేశాడు. ఈ విషయంలో గ్రామస్థులు నీటి ప్రవాహానికి అడ్డంగా కట్టడాలు కట్టారని ఆందోళనలు కూడా చేశారు. లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు కలసి ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని కాను గుల కుంట (వీరమోని కుంట) నుండి వరద నీరు, మిగు లు జలాలు ఈ భూమి మీదుగా వచ్చి గురుకుంట చెరువులో కలుస్తాయని అక్కడి నుండి నేరుగా హిమాయత్ సాగర్‌కు చేరుకుంటాయని పేర్కొన్నారు. అయితే లింగారెడ్డి గూడ గ్రామ సమీపంలో నీటి ప్రవాహానికి అడ్డుగా గోడలు నిర్మించారని ఇరిగేషన్ శాఖ అదికారులకు ఫిర్యాదు చేశారు.

**ఇరిగేషన్ శాఖ అదికారుల తీరు ఇలా..**

గ్రామస్థుల ఫిర్యాదుతో గత సంవత్సరం మార్చి 9న షాద్‌నగర్ ఇరిగేషన్ శాఖ అధికారిని డిఈ కరుణశ్రీ స్థలాన్ని సందర్శించారు. వెంటనే కల్వర్టుకు అడ్డుగా కాంపౌండ్‌వాల్‌లు నిర్మించారని, పొలంలో మట్టిని పోసి ఎత్తు పెంచడమే గాక కెనాల్‌ను ఆక్రమించారని అప్పటి ఆర్‌డివోతో పాటుగా షాద్‌నగర్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. సరిగ్గా ఇది జరిగిన నాలుగు నెలల తరువాత (2023 జులై 1)న నీటిపారుద ల శాఖ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణశ్రీ, అప్పటి ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ గోపాల్, ఇరిగేషన్ శాఖ అదికారి రవిందర్ రెడ్డి, సర్వేయర్ బీమ్లానాయక్‌లు పైసర్వే నెంబర్లలోని భూములను జాయింట్ ఇన్స్‌స్పెక్షన్ చేశారు. ఈ జాయింట్ ఇన్స్‌స్పెక్షన్ తరువాత ఏం జరిగిందో తెలియదు కాని గతంలో

మిగతా 2లో

# ప్రకృతికే అందం బతుకమ్మ



**మొదటిపేజీ తరువాయి...** ప్రతీక్ జైన్ బతుకమ్మల వద్దకు వెళ్లి మహిళలతో కలిసి బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగను కలెక్టర్ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్, డిఆర్డీఓ శ్రీనివాసులు,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,డిపిఆర్ఓ చెన్నమ్మ,అడిషపల్ డీఆర్డీఓ సరోజ,డ్వాక్ర గ్రూప్ మహిళలు, ఇతర శాఖల అధికారులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకారం

**మొదటిపేజీ తరువాయి...** మంత్రిత్వ శాఖ స్థాయి సంఘ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన వివిధ విషయాలపై పరస్పరం చర్చించారు. ముఖ్యంగా జిఓ నెంబర్ 111 ప్రాంతాన్ని సస్టైనబుల్ డెవలప్మెంట్ జోన్ గా మార్చాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న షాబాద్ మండలంలోని సీతారాంపురం గ్రామ దేవాలయ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, జంట నగరాలలో నడుస్తున్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్వహణపై మరియు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్వహణపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న సమస్యలపై లోతైన చర్చ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేయడం జరిగింది. పరస్పరం భిన్న మైన వైరి రాజకీయ పార్టీలలో ఉన్నా,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తన సహాయ, సహకారాలు సూచనలు సలహాలు ఎల్లవేళ అందిస్తానని ఈ సందర్భంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏది ఎలా ఉన్నా రాజకీయాలకతీతంగా రంగారెడ్డి వికారాబాద్ జిల్లాలను అభివృద్ధి పథంలో మైలురాళ్లుగా నిలపడమే తన ముందున్న ప్రథమ కర్తవ్యం అని ఈ సందర్భం గా ఆయన తెలిపారు.

## షాదీఖానా స్థలాన్ని పరిశీలించిన అధికారులు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08) : మండల కేంద్రంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన షాదీఖానా నిర్మాణం కోసం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ స్థానిక మైనార్టీ నాయకులతో కలసి షాదిఖానా నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు కావడం జరిగిందని వారు తెలిపారు. షాదిఖానా నిర్మాణానికి అనువైన స్థలం లభించిన వెంటనే నిర్మాణం పనులు చేపట్టానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఇ వంశీకృష్ణ, కార్యాలయం పర్యవేక్షకులు వేణుగోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి ఏజాజ్ అలీ, మైమూద్,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడలా.. ఇప్పుడిలా..!

**మొదటిపేజీ తరువాయి...** ఇరిగేషన్ అధికారులు ఎవరిపై చర్యతీసుకోవాలని ఫిర్యాదు చేశారో వారికి అనుకూలంగా నివేదిక ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈ జాయింట్ ఇన్స్పెక్షన్ నివేదిక ఇచ్చిన సరిగ్గా 14 నెలల తరువాత (9 సెప్టెంబరు 2024)న జాయింట్ ఇన్స్పెక్షన్‌లో పాల్గొన్న ఇరిగేషన్ శాఖ అధికారి రవీందర్ రెడ్డి మళ్లీ ఫరూఖ్‌నగర్ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశాడు. 27, 28, 29, 30 సర్వే నెంబరులోని భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి మట్టి నింపడం ద్వారా వరద నీరు కల్వర్టులోనికి వెల్లడంలేదని దీంతో చెరువుకట్ట తెగిపోయే ప్రమాదం ఉందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇలా ఇరిగేషన్ శాఖ అధికారులు ఎవరికి తోచినట్లు వారు ఇష్టారాజ్యంగా రిపోర్టులు ఇస్తూ వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. భూయజమానితో కుమ్మక్కై అదికారులు అత నికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు.



**ఏక్ ఫస్లా భూములే...**

లింగారెడ్డిగూడ గ్రామంలోని సర్వేనెంబరు 27, 28, 29, 30లో గల భూముల పాత రికార్డులను పరిశీలిస్తే వాటి ప్రకారం ఆ భూముల స్వభావం ఏక్ ఫస్లా శిఖిస్తు భూమిగా నమోదై ఉన్నాయి. అంటే ఏడాది కాలంలో ఒక పంట మాత్రమే పండించుకోవడానికి వీలుగా ఉన్న భూములు అని అని అర్దం. మిగతా సమయంలో ఆయా భూముల్లో పూర్తిగా నీరు నిలువ ఉంటుందని వ్యవసాయానికి అనుకూలంగా ఉండదనేది ఏక్‌ఫస్లా భూములకు అర్థం. కాలక్రమేనా విక్రయాలు జరిగిన తరువాత ఆ భూములను కొన్న వారు అక్కడకు బారీగా మట్టిని తరలించి భూమి ఎత్తును పెంచారనేది గ్రామస్థుల వాదన. ప్రకృతికి అడ్డుగా గోడలు కడుతున్నా పట్టించుకునే అధికారులే కరువయ్యారని, ఇరిగేషన్ శాఖ అధికారులు పూర్తిగా అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్నారని బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

**మొదటిపేజీ తరువాయి...** హర్యానాలో బీజేపీ ఏర్పాటు చేయబోనున్న హ్యాట్రిక్ ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణు గోపాల్ అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్‌కు పట్టం కడితే.. హర్యానా ప్రజలు మాత్రం బీజేపీపై తమ విశ్వాసాన్ని ఓటు రూపంలో చూపించా రన్నారు. ఈ క్రమంలో హర్యానాలో ఏర్పడబోతున్న బీజేపీ హ్యాట్రిక్ విజయానికి వేణుగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా బీజేపీని ఆధరించిన హర్యానా ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**దుర్గా మాతాకు ప్రత్యేక పూజలు**

విజయ దశమి సందర్భంగా కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుక్కా వేణుగోపాల్ మంగళవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్పహాడ్‌లోని భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తొక్కల శ్రీనివాస్ రెడ్డి, లలిత్ వర్రీ, జోగ్గు కిరణ్ కుమార్, గుంటి ప్రవీణ్, సూర్యభాస్కర్, నర్సింహ, జోగ్గు చరణ్, శ్రీహరి, గుంటి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

### హర్యానాలో విజయంతో బీజేపీ నేతల సంబరాలు

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి**



మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబరు 08) : హర్యానాలో మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ఆ రాష్ట్ర ప్రజలకు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షలు బొక్క నర్సింహ్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హర్యానాలో ఏర్పడబోయే ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకముతో ప్రజలు మరోసారి పట్టం గట్టిరని అభిప్రాయపడ్డారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆ రాష్ట్ర ప్రజలు మంచి విజయాన్ని లభించిందన్నారు. ఎగ్జిట్ పోల్స్ బీజేపీకి అనుకూలంగా లేకపోయినా... హర్యానా ప్రజల తీర్పుమాత్రం బీజేపీ పాలనకు మద్దతుగా నిలువడం సంతోషకరమని అన్నారు.

## నిర్లక్ష్యానికి గురవుతున్న ఓపెన్ జిమ్‌లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : ఓపెన్ జిమ్‌లను పట్టించుకునే నాథుడు కరువయ్యారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిర్వీర్యమవుతున్నాయి. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని నార్సింగి హైట్స్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ల నిర్వాహణ కరువవ్వడంతో జిమ్‌లోని పరికరాలు పూర్తిగా పాడైపోతున్నాయి. రోజురోజుకు ఈ ఓపెన్ జిమ్‌లలో ఉన్న పరికరాలు పాడువుతుండటంతో స్థానికంగా ఉండే ఆకతాయిలు ఈ పరికరాల సామగ్రిని దొంగిలిస్తున్నారు. నిత్యం ఓపెన్ జిమ్‌లలో సేద తీరేందుకు వచ్చే వారు పరికరాలు లేని ప్రాంగణాన్ని చూసి నిరాశకు గురవుతున్నారు. లక్షల రూపాయలను వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్‌ల పరికరాలు రోజురోజుకు నిర్లక్ష్యానికి గురవుతుండటంతో ప్రజలు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారుల నిర్వాహణ లేకపోవడంతోనే ఈ ఓపెన్ జిమ్‌లు నిర్వీర్యం అవుతున్నాయని మండిపడుతున్నారు. గతంలో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే నేతలు ఇప్పుడకు పోయారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయలను వెచ్చించి నార్సింగి హైట్స్‌లో ఓపెన్ జిమ్‌ను అధికారులు ఏర్పాటు చేసి ఇప్పుడు నిర్వాహణ చేపట్టకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసి పట్టించుకోకపోవడంతో ఆకతాయిల కన్ను ఈ జిమ్‌పై పడింది. ఇంకెముంది అందులో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించి అమ్మి చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నట్లు అధికారులకు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తె రిచి ఓపెన్ జిమ్‌ల నిర్వాహణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాలి : కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : ప్రకృ తిలో లభించే పూలతో దేవతను చేసి పూజించే వేడుక 'బతు కమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీతలతో కలిసి పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమని, సేకరించిన పూలతో అందంగా బతుకమ్మను పేర్చి పూజిస్తారని తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రత్యేకత సంతరించుకుందని తెలిపారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగ అని అన్నారు. మన సంస్కృతిని సాంప్రదాయాలను పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. బతుకమ్మ పండుగను మహిళలంతా ఒకచోట చేరి తొమ్మిది రోజులపాటు సంతోషంగా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగని అన్నారు. విజయ దశమి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, పిడి మెప్మా, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com







బోనమెత్తుకున్న అదితి రెడ్డి

# ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః పూల పండుగ బతుకమ్మ సంబరాలకు మేడ్చల్ కలెక్టరేట్ వేదికైంది,కార్యాలయ ఉద్యోగులు తీరొక్క పూలతో బతుకమ్మ లను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా గౌరి మాత పూజ నిర్వహించి,డిఆర్వో హరిప్రియ తో కలిసి ముఖ్య



అతిథులుగా హాజరై బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను ఆచార సంప్రదాయంగా జరుపుకుంటూ డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ... ప్రకృతి ని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మలను చాలా బాగా చేసారని, పండుగలను అందరు కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్, డిఆర్ఓ లు ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు.జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలను అందంగా పేర్చి తెచ్చిన డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల వారికి పెద్ద బాలశిక్ష పుస్తకాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా బహుకరించారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషం గా ఆడారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్నీ రంగాలలో పెద్ద పీట

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్నీ రంగాలలో పెద్ద పీట వేయడం జరుగుతుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. తాండూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆయన పెద్దేముల్, యాలాల మండలాలకు చెందిన నలభై ఐదు మందికి దాదాపుగా 14లక్ష ల విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఇచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వపథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు పేదల కోసం ప్రభుత్వం ఎన్ని నిధులు ఐన ఇవ్వడానికి సిద్ధంగా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ధార సింగ్, నర్సిరెడ్డి, పురుషోత్తం, శ్రీనివాస్, లొంకా రాములు, లొంకా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

● ఉనికిని కాపాడుకునేందుకే మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 8): అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని, ఉనికిని కాపాడుకునేందుకే మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పాదయాత్రకు తెరలేపారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో అచ్యుతారెడ్డికి మంత్రి పదవీ దక్కగా, ప్రస్తుతం కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డికి అవకాశం రావడంతో సీఎం అయ్యారన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకుంటానని చెప్పి చేసిందేమి లేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతుంటే మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి శివారులో మెడికల్, పశువైద్య, నర్సింగ్ కళాశాలలు, తిమ్మాయిపల్లి దగ్గర హార్టికల్చర్ కళాశాల, కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాలలను ప్రభుత్వం మంజూర్ చేయడం జరిగిందన్నారు. గతంలో విద్యాభ్యాసం కోసం కొడంగల్ ప్రాంత విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెల్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం కొడంగల్‌ను ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే మాజీ ఎమ్మెల్యే ఫార్మాసిటీ, రైతు బంధు, రైతు రుణమాఫీ పేరుతో ప్రజలకు మాయమాటలు చెబుతూ పాదయాత్ర పేరుతో అడ్డుకునేందుకు ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. రైతు బంధు, రుణమాఫీ గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని, గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రుణమాఫీ చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడంతో జీర్ణించుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలను నమ్మి ప్రజలు, రైతులు మోసపోవద్దని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నయీమ్, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, బాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, ఆసిఫ్‌ఖాన్, తార్యానాయక్, జీ.రాము, రమేశ్, క్రిష్ణంరాజు, సయ్యద్ హమీద్, అశ్వాక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

● శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ హరిశంకర్



ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్య నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడిపల్లి శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మిదేవి కృపా కటాక్షాలు ప్రజలకు కలగాలని, అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పిఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర శాఖలో దోమ మండలానికి పెద్దపీట




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర శాఖలో దోమ మండలానికి చెందిన ఏడుగురికి పదవులు దక్కాయి. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జి. గోపాల్, సి. కృష్ణయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లాల్య నాయక్, బాబుచంద్, రాష్ట్ర కార్యదర్శిగా వేణుగోపాల్, వెంకటయ్య, పాండు 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ప్రమాణస్వీకారం చేశారు, అలాగే జిల్లా శాఖలో కూడా దోమ మండలానికి చెందిన చక్రవర్తి, స్వాతి, వాణి, స్వప్న రాణి, వెంకట్ చారి, భీమ్యా నాయక్, శ్రీనివాస్, భీమయ్య, సతీష్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, రాఘవేందర్,కృష్ణ, రామచంద్ర రెడ్డి,పలువురు ఉపాధ్యాయులకు జిల్లా శాఖలో పదవులు దక్కాయి. ఈ సందర్భంగా దోమ మండల అధ్యక్షులు ఆర్. కేశవులు మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్ర శాఖలో పదవులు దక్కిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్, దోమ అమర్నాథ్, మండల గౌరవ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ సింగ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామాన్నిసల్లగా సూడు తల్లి

● బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ● లక్ష్మన్న గారి అంజిరెడ్డి



పూడురు మేజర్ న్యూస్(అక్టోబర్ 08)ః అమ్మవారి ఆశీస్సులతో ప్రజల ంతా సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాల తో ఉండాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీయాగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో రైతులకు బాగా పంటలు పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు రవీందర్ రెడ్డి, భుజంగ రెడ్డి, దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# హామీలకు ఎగనామం..ప్రజలకు పంగనామం

▶▶ రియల్ వ్యాపారం కోసమే మూసీ సుందరీకరణ ▶▶ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి ఎందుకు నిధులు కేటాయించలేదు

▶▶ పేదల ఇండ్లు కూలుస్తున్నారు.. హైకోర్టు, మ్యూజియంను కూల్చేస్తారా ▶▶ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చెర్మెన్ రాజావరప్రసాద్ రావు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు08) :ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టడం ద్దారా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు పంగనామాలు పెట్టారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ పనులు అనే అంశాన్ని తెరమీదకు తెచ్చారని రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్ రావు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని దేవి గ్రాండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్పు ట్యాగ్‌లైన్ పెట్టుకుని అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఏమార్చుతుందన్నారు. 10 నెలల కాలంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా చేసిందేమిటో చెప్పాలన్నారు. పాలమూరు బిడ్డగా ప్రజలు ఆశీర్వదిస్తే జిల్లాకు ఆయన ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పాతరేసి సీఎం రేవంత్ రెడ్డి మూసీలో మునిగితేలుతున్నారని ఎద్దేవా చేశారు. మూసీ ప్రక్షాలన కోసం లక్షా 50 వేల కోట్లను ఖర్చు చేయాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 5 వేల కోట్లను ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి పనులు 80 శాతం వరకు పూర్తయ్యాయని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణ, హైడ్రా పురుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. మూసీ రివర్ బెడ్ లో కేవలం పేదల ఇండ్లే కాదు ఇమ్లీబన్ బస్ స్టేషన్, సాలార్‌జంగ్ మ్యూజియం, హైకోర్టు, ఉస్మానియా ఆసుత్రి నిర్మానాలు ఉన్నాయని వాటిని కూడా కూల్చివేస్తారా అని ప్రశ్నించారు. గతంలో కేసిఆర్ హయాంలో మూసీ ప్రక్షాలనకు నాంది పడిందన్నారు. మూసీ నదిలో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రాలను పూర్తిచేస్తే చాలు మూసీలో మంచి నీరు ప్రవహిస్తుందన్నారు. ఆ విషయాన్ని పక్కన పెట్టి రియల్ వ్యాపారం కోసం పరితాపాలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా కమ్యూనిష్టులు నోరుమొదపడం లేదన్నారు. అసలు కమ్యూనిష్టు పార్టీలు ఉన్నాయా ... చచ్చాయా అంటూ మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిష్టు పార్టీలు ఊడిగం చేస్తున్నాయన్నారు. పది నెలల కాలంలో 76 వేల కోట్ల అప్పు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పైసలు పడేసి పదవులు కొనడం కాదు పాలమూరు ప్రజలకు ఏం చేశారో తెలియజేయాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ హయాంలో కనీసం ఎమ్మెల్యేలు కూర్చోడానికి క్యాంపు కార్యాలయాలు నిర్మించలేదని, కేసిఆర్ హయాంలో ప్రతి నియోజకవర్గంలో క్యాంపు కార్యాలయాలు నిర్మించారన్నారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానంటున్న డబల్ బెడ్ రూమ్‌లు సహితం గత ప్రభుత్వం నిర్మించినవేనన్నారు. ప్రజలకోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. గ్రామాల్లోనికి కాంగ్రెస్ నాయకులు వస్తే హామీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గుండు అశోక్, రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు కాంగ్రెస్ నేతలు బికెఆర్, ఎస్‌కెఆర్‌ల పూజలు

▶▶ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు ▶▶ మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08): మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా దుర్గాభవానీ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాన్ని సోమవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములుతో పాటు ఆమనగల్లు, కుర్మేడ్ కు చెందిన పలువురు నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, స్థానికులు, భక్తులతో కలిసి వారు మండపంలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.తదనంతరం మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా దుర్గాభవానీ ఉత్సవకమిటి సభ్యులు, నాయకులు మసున విష్ణునేత, పల్లె జంగయ్యగౌడ్, రామకృష్ణ, సురేష్, అన్నెపాక మహేష్; కోనాపురం రాజు, విజయ్, లింగం, మహేష్; శ్రీను గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంజూరైన ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

★స్థానిక నేతలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులకు వినతిపత్రం అందజేసిన కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08): కడ్తాల్ మండల కేంద్రంలో పేదల ఆరోగ్య పరిరక్షణకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు ఆర్.వి. కర్నన్ (ఐఏఎస్)కు వినతిపత్రం అందజేసినట్లు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు 66 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టేలా మంజూరు చేయడం జరిగిందని, రంగారెడ్డి జిల్లాలోని గండిపేట్, కడ్తాల్, చౌదరిగూడల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలకు గత ప్రభుత్వం 4కోట్ల 29లక్షల రూపాయల నిధులను కేటాయించగా ఇందులో కడ్తాల్ పిహెచ్‌సి నిర్మాణానికి కోటి 43లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఆయా పిహెచ్‌సిల నిర్మాణాలను వెంటనే చేపట్టేలా అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినప్పటికి ఎన్నికల నియమావళితో నిర్మాణాలు చేపట్టలేకపోయినట్లు తెలిపారు.నిత్యం వందల సంఖ్యలో శివారు గ్రామాలు, తాండల పేదలు వైద్య సేవలకు కడ్తాల్ ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వ హాయంలో మంజూరైన కడ్తాల్ పిహెచ్‌సి భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టి పేదలకు ఇబ్బందులు దూరం చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు ఆర్.వి. కర్నన్ ను కోరినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు. వినతిపత్రం అందజేసినవారిలో తనతో పాటు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ మార్కెట్‌కమిటి డైరెక్టర్ లాయక్‌అలీ, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు.

# ఘనంగా స్థానికులు నవరాత్రి ఉత్సవాలు..



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 08)ః దసరా దేవి నవరాత్రులు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్‌లో దివ్యజ్యోతి యూత్ ఆద్వర్యంలో హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పూజల్లో పాల్గొని దుర్గాదేవి ఆశీస్సులు పోందడం జరిగింది.

# అలరించిన సాంప్రదాయ నృత్యాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):దేవి నవరాత్రుల సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి ప్రాంగణంలో సోమవారం రాత్రి చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముత్యాలు డ్యాన్స్ అకాడమీ, మంజు ప్రియ డ్యాన్స్ మాస్టర్ ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి, భరతనాట్యం లాంటి సాంప్రదాయ నృత్య ప్రదర్శనతో అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యానికి వీక్షకులు మంత్రముగ్ధులయ్యారు. అమ్మవారి సమీపంలో ఎంతో చక్కగా నృత్య ప్రదర్శన నిర్వహించిన ముత్యాలు డ్యాన్స్ అకాడమీ, డ్యాన్స్ మాస్టర్ మంజు ప్రియకు యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారులను సత్కరించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ సచిన్ సోనీ, శ్రీను, యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు నాగార్జున, అప్పం కృష్ణ, సురేష్, వీరేష్, జి కృష్ణ, శేఖర్, భరత్, సతీష్, ప్రదీప్, ముత్యాలు డాన్స్ అకాడమీ బృందం, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యం సాధ్యం

–దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు నీపై ఉంటాయి

–గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 8) ః కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి అన్నారు. చేవెళ్ల గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె కందాడ హిందు ఎంబీబీఎస్‌లో ఉచిత సీట్ సాధించడంతో సోమవారం రాత్రి చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో హిందు ల్యాప్‌టాప్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కష్టపడి చదివితే విజయం వరిస్తుందన్నారు. డబ్బులు లేకున్నా ఉన్నత చదువులు చదవచ్చని హిందు నిరూపించిందన్నారు. మరింత కష్టపడి చదివి డాక్టర్ అయి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని విద్యార్థి హిందుకు సూచించారు. చేవెళ్ల గ్రామ ప్రజలు, దుర్గామాత అమ్మవారు నీ వెంట ఉందని, తప్పకుండా డాక్టర్ కావాలన్నారు. విద్యార్థి హిందు మాట్లాడుతూ.... ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమిస్తానన్నారు. మీరందరూ తమపై చూపిస్తున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్యురాలై పేదలకు మంచి వైద్యం అందించడంతో పాటు తల్లిదండ్రుల కలలను నిజం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్, ప్రశాంత్, వడ్ల ఆనంద్, నాయకులు దండు సత్తి సత్యనారాయణ, వేణు ,మాణిక్యం, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి పంట కోనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలి

● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(అక్టోబర్ 08):రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సుమారుగా 2లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2024-25 సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్ లైన్‌లో నమోదు కాని రైతుల లిస్టుకు ఏఈఓలు సర్టిఫై చేస్తే ఆన్ లైన్ దృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ దృవీకరణ సర్టిఫికేట్‌లు జారి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కు మద్దత్తు ధర రూ. 7521 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ. 7121/- ప్రతి క్వింటాలు కు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని తూనికలు కొలతల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.అగ్ని ప్రమాధాలు సంభవించకుండా ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని,పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో రైతులు ఎవ్వరు కుడా జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకురాకుడదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, సి సి ఏ బ్రాంచ్ మేనేజర్, విద్యుత్, రవాణా, పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు.

# గెలుపు కన్నా క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యం...

● క్రీడలలో ప్రతి ఒక ఓటమే గెలుపునకు నాంది, ఓటములే జీవిత పాఠాన్ని నేర్పుతాయి

● జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి

● స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎస్పి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): గెలుపు కన్నా క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యమని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ ల స్పోర్ట్ మీట్ ముగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లకు వాలీబాల్, టాగ్ అఫ్ వార్, 100 మిటర్స్, 200 మిటర్స్, క్రికెట్ మొదలగు క్రీడలలో పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... డిటిసి ప్రిన్సిపాల్ మురళీధర్ మీరందరికి మంచి శిక్షణను అంధించడం జరుగుతుంది అని చెప్పారు. గెలుపు కన్నా స్పోర్ట్స్ లలో పాల్గొనడం చాలా ముఖ్యమని, జీవితం కూడా ఒక క్రీడా లాంటిదే, క్రీడలలో ప్రతి ఓటమి, జీవిత పాఠాన్ని నేర్పుతుందన్నారు. జీవితంలో ఏవిధంగా విజయం సాదించాలి అనేది ఓటమి నుండే తెలుస్తుందన్నారు. క్రీడలు ఆడడం వలన శారీరకంగానూ, మానసికంగానే కాకుండా భవిష్యత్తులోకూడా ఆరోగ్యంగా ఉంచడంలో, సంతోషకరమైన కమ్యూనిటీని నిర్మించడంలో, జీవితంలో క్రమశిక్షణగా ఉండుటలో క్రీడలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. జీవితంలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకొని విజయం సాదించాలి అంటే ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని తెలిపారు.కావున ఆరోగ్యంగా ఉండుటకు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఏదో ఒక క్రీడలో తప్పని సరిగా పాల్గొనాలని, పోలీస్ డిపార్ట్మెంట్లో పోలీస్ అధికారులు రిటైర్మెంట్ వరకు ఫీట్ గా ఉండటం కొరకు క్రీడలు,వ్యాయామం చాలా ఉపయోగపడుతాయి కావున ప్రతి ఒక్కరూ తమ రోజువారీ కార్యక్రమాలలో క్రీడలకు, వ్యాయామానికి ప్రాముక్యత కలిగించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో గెలుపొందిన వారికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించి వారికి మెమంటోలు అందించారు.డిటిసి నందు శిక్షణ ఇస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన అభినందించి మేమంటోలు అందించారు.ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ మురళీధర్,జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిటిసి డిఎస్‌పి విజయ్ కుమార్ ఏఆర్ డిఎస్‌పి వీరేశ్ సిఎల్‌ఐ, ఇన్స్పెక్టర్‌లు,ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.




# నిషేధిత ప్లాస్టిక్ వాడితే భారీ జరిమాన

● సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఆకస్మిక తనిఖీలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోవాణిజ్యసముదాయాల్లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై అకస్మిక తనిఖీలను నిర్వహించాలని కమిషన్ త్రితేశ్వర్ రావు అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బాలమురళి సారధ్యంలో నగరంలోని పలు వాణిధ్యసముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో షాపుల యజమానులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్నట్లు గ్రహించి వారినుండి అపరాధ రుసుము వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ... పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని వాణిజ్య సముదాయాల యజమానులందరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదానికి సహకరించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు.



పీర్జాదిగూడ నగరపాలక సంస్థపరిధిలో ఓ షాపు యజమానికి ఫైన్ వేస్తున్న మున్సిపల్ అధికారులు

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు



టెంట్ హౌస్ ప్రారంభిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):

యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో సాయిరాం టెంట్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు, స్థానిక నాయకులు భీమ్లా నాయక్, తేజ నాయక్, బాలు నాయక్, గోపాల్ నాయక్, నిర్వాహకులు నెహ్రూ నాయక్, తదితరులు ఉన్నారు.

# రైతుకుటుంబాలను అండంగా ఉంటాం...

● పిఎస్ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



ఆర్థిక సహాయం అందిస్తున్న పిఎసిఎస్ సిబ్బంది

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్నరైతులు ఎవరైనా మరణించిన వారికుటుంబాలను పిఎసిఎస్ ఆధ్వర్యంలో అన్ని విధాలా ఆదుకుంటామని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాల్విడ్ గ్రామానికి చెందిన చెంచు లక్ష్మయ్య గుండెపోటుతో మరణించడంతో తను అందుబాటులో లేకపోవడంతో పిఎసిఎస్ ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి పిఎసిఎస్ నుండి 9వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కరెడ్డి, స్థానికులు రాములు, దాసరి లాలయ్య, కుక్కల శ్రీనివాస్, హాస్టల్ రాములు, పెద్ద హన్మయ్య, ఈడిగి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సంతోషంగా గడుపుతున్న పూర్వ విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 2002-03 పదవ తరగతి బ్యాచ్‌విద్యార్థులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఒక్కటై కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు ఆత్మీయసమ్మేళనానికి హాజరయ్యారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు. పోటా పోటీగా ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు స్వామి, నర్సింలు, రాంలాల్, సురేష్, పవన్, నర్సింలు, వినోద్, సత్యయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
9 అక్టోబర్ 2024

## ఓసీ మత్తులో మూసీ గురించి మాటలా..! కాంగ్రెస్ ఆదివాసీ జిల్లా చైర్మన్ శ్రీను నాయక్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు08) : ఓసీ మత్తులో మూసీ గురించి రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై అవాక్కులు చవాక్కులు ప్రేలాడని కాంగ్రెస్ ఆదివాసీ జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత, ఆయనను విమర్శించే స్థాయి రాజా వరప్రసాద్ రావుది కాదన్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్, ప్రజా సంఘాల గురించి మాట్లాడితే షాద్‌నగర్ నియోజకవర్గం నుండి తరిమికొడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ కట్టించిన క్యాంపు కార్యాలయాల్లో కూర్చుని ఎమ్మెల్యేలు విమర్శలు చేస్తున్నారని రాజావరప్రసాద్ రావు చెప్పడం అవివేకమన్నారు. నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన పోరాటం ఏమిటో చెప్పాలన్నారు. కూర్చీ వేసుకొని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలు రాజావరప్రసాద్ రావుకు గుర్తులేవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కమ్యూనిస్టులు, ప్రజా సంఘాలు గమనిస్తున్నాయని, ప్రశ్నించే గొంతుకలు సమయం వచ్చినపుడు ప్రశ్నిస్తాయన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నించిన వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలు పాలు చేశారన్నారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి యాభై ఓట్లు తెచ్చుకోని నువ్వా రేవంత్ రెడ్డి గురించి మాట్లాడేది అంటూ ఎద్దేవా చేశారు. గత పాలనకు కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కలిసి ప్రజా సంఘాల మద్దతుతో కర్రు కాల్చి వాతపెట్టారని, ఎన్నికల్లో బుద్ధి చెబితేనే కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు పరిమితమయ్యాడనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సోయి తప్పి మాట్లాడుతున్న రాజావరప్రసాద్ వాస్తవాలు గ్రహించాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేవగిరి నవీన్, వేణు నాయక్, వినోద్‌నాయక్, రాజు, తదితరులు ఉన్నారు.

## బాలాపూర్ డిఐ మధు బదిలీతో ...ఎస్ హెచ్‌ఓగా ప్రమోషన్

### బాలాపూర్ స్టేషన్ సీఐ భూపతి తో పాటు సిబ్బంది డిఐ మధును సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 08):బాలాపూర్ పోలీస్ స్టేషన్ డిఐ ఎ.మధు సాధారణ బదిలీలో భాగంగా మంచాల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఏసిపి లక్ష్మి కాంత్ రెడ్డి బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ భూపతి స్టేషన్ సిబ్బందితో ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం మధు (డి ఐ ) ఏ హెచ్ ఓ మాట్లాడుతూ... బాలాపూర్ పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ గా పని చేసిన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. ఏసీపీ, సీఐ వారు మాట్లాడుతూ... మీ సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలి, మీరు ఇంకా ఉన్నత స్థానంలోకి వెళ్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్కులపల్లిలో భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు కుంకుమార్చన

**★తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసి దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, మహిళలు**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపంలో మంగళవారం అమ్మవారు మహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసి దంపతులైన భట్టు అనురాధకిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో దుర్గామాతకు కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుంకుమార్చనతో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, స్థానికులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, తాజా మాజీ ఎంపి టిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి దంపతులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, పాపయ్య, రక్షిత్‌రెడ్డి, అక్షయ్, కళ్యాణ్, నితిన్,



సంజయ్, జశ్వంత్‌సాయి, గ్రామమహిళలు, భక్తులు, నాయకులుపాల్గొ న్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

**–చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేశం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 8) ః ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకటేశం అన్నారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి మంగళవారం నేషనల్ హైవే రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దసరా పండుగ వేళల్లో ఊర్లకు వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు, ప్యాసింజర్లు తమ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, డ్రైవర్ ఖచ్చితంగా వాహన ఇన్సూరెన్స్, యూనిఫామ్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనదారులు అతివేగంగా, సెల్‌పోన్లు మాట్లాడుతూ.... వాహనాలను నడపరాదన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించిన వారికి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని సూచించారు.

## ఎగ్జిట్ పోల్స్‌ను తలకిందులు చేసిన ఫలితాలు

**★హరియాణలో హ్యాట్రిక్ సాధించిన కమలం**

**★ హర్షం వ్యక్తం చేసిన మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 08): హరియాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నిల ఫలితాలు ఎగ్జిట్ పోల్స్‌ను తలకిందులు చేసి అనూహ్య ఫలితాలతో భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించింది. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో బీజేపీ విజయం సాధిచడంతో మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జీ ఎల్మటి దేవేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో వికసిత్ భారత్ దిశగా బాటలు వేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడిని ప్రజలు విశ్వసించారని, అందుకే ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికుట్రలు చేసిన ప్రజలు బీజేపీతోనే దేశ,రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యమని నమ్మి హర్యానలో హ్యాట్రిక్ విజయాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు.

## బీజేఎంసీలో యూజీడీ పనులను చేయించిన కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి పనులను ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్ సావిత్రి, యూజీడీ టీం అరుణ్, సంతోష్, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : బతుకమ్మ ఉత్సవాలు మన సంస్కృతికి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 16 ఫీట్ల బతుకమ్మను అమర్చి బతుకమ్మ పండుగ సంబరాలను కోకాపేట్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాల ఆవశ్యకతను భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యాంకర్ శ్యామల, వైస్ చైర్మెన్ గోపాల విజయబాబు, కౌన్సిలర్లు యాదమ్మ, ఉషారాణి, దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, పత్తి ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డీఈ నర్సింహ్మరాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అకౌంటెంట్ కృష్ణయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిడిపిఓ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08): ఆమనగల్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్. శాంతిరేఖ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రాజెక్టు పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ఆవరణలో రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒకచోట ఉంచి తెలంగాణ సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ శాంతిరేఖ మాట్లాడుతూ ప్రతియేటా విజయదశిమికి ముందు బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన పలువురు నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 08): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపరంగా కలిసి పలువురు నేతలు అభినందనలు తెలియజేశారు. బాలాపూర్ గ్రామ వాసులు, బడంగ్పేట్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు కలిసి చిలక రాజు సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఎంసి కార్పొరేటర్ అనిత ప్రభాకర్ (ప్రభు) బాలాపూర్ వాసి బాలరాజ్, బొమ్మరాజు వెంకటేష్, సుమన్,తదితరులు ఉన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న శ్రీరామ కాలనీ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):దసరా నవరాత్రుల సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని సోమవారం శ్రీరామ కాలనీకి చెందిన పలువురు నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో షేక్ జహంగీర్, కపిల్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ఉస్కెమూరి నిరంజన్, దామోదర్ సచిన్ సోనీ, వెంకటేష్,బాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు కాలనీ నాయకులను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష

● పక్కా ప్రణాళికను రూపొందించండి
● అదనపు కలెక్టర్ రాధికా గుప్త




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః మేడ్చల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలకు సంభందించి వచ్చే ఏడాది చేపట్టాల్సిన పనులపై మంగళవారం కలెక్టరేట్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లాలో రానున్న సంవత్సరంలో ఉపాధి హామి పథకం కింద చేపట్టాల్సిన పనులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మండల్ పంచాయితీ అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు అవగాహణ కల్పించారు.

పక్కా ప్రణాళికను రూపొందించాలిః అదనపు కలెక్టర్ రాధికా గుప్త



ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త మాట్లాడుతూ... జిల్లాలో ఉపాధి హామీ పథకం పనుల అమలుకు పక్కా ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ , హార్టికల్చర్ రైతుల గుర్తింపు, నర్సరీలలో మొక్కల పెంపుదల కోసం తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. నీటి నిలువల సౌకర్యాలు పెంపొందించడం, ఉపాధి హామీ పథకం లో గుర్తించిన 266 పనులు, ఎన్.ఆర్.ఎం, వ్యవసాయ సంభందిత, స్వయం ఉపాధి పనులు, వ్యక్తి గత పనులను గుర్తించాలన్నారు. ఈ పనులకు సంభందించి గ్రామ సభ ప్రణాళిక 30 నవంబర్ 2024 నాటికి, మండల స్థాయి ప్రణాళికను 25 డిసెంబర్ నాటికి, జిల్లా స్థాయి ప్రణాళికను 21 జనవరి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ సాంబశివ రావు,జిల్లా పరిషత్తు డిప్యూటీ సి.ఇ.ఓ నీరజ, డి.పి.ఓ కొండా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు కట్ట అంజనేయులుగౌడ్ ప్రత్యేక పూజలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 08): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడ మక్తలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో మండపంలో ప్రతిష్టించిన దుర్గామాతను నిత్యం వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కట్ట అంజనేయులుగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# క్రమశిక్షణ కోల్పోయిన దోమ ఎస్బిఐ బ్యాంక్

● దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకలగోవర్ధన్ ముదిరాజ్



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః దోమ మండల పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్‌లో సిబ్బంది బ్యాంక్ కు వచ్చిన ఖాతా దారులతో అగౌరవంగా, అమర్యాదగా వ్యవహారిస్తున్నారని దోమ మండల బిసి సంఘం అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్బంగా గోవర్ధన్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచిన రుణమాఫీ నేటికీ దోమ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ లో మాత్రం నేటికీ నత్త నడకన సాగుతుందని, మండల వాసులు బ్యాంక్ చుట్టూ నేటికీ తిరుగుతున్నారని అన్నారు.పని చేస్తున్న సిబ్బంది ఖాతా దారుల సమస్యను తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహారిస్తూ రైతులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బ్యాంక్ లో మహిళలు సోమ్మ సిల్లీ పడిపోయిన పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. గత కొన్ని రోజుల క్రిందట అయినాపూర్ గ్రామానికి చెందిన ఒక మహిళ పక్షవాతంతో మంచాన పడ్డ మహిళను దోమ ఎస్బిఐ అధికారి తనను బ్యాంక్ కు తీసుకువస్తేనే డబ్బులు ఇస్తా లేకపోతే ఇవ్వననగా, తన కుమారుడు గత్యంతరం లేక తల్లిని బ్యాంక్‌కు తీసుకువచ్చిన అనంతరం డబ్బులు ఇచ్చిన పరిస్థితి దోమ ఎస్బిఐ బ్యాంక్‌లో ఉన్నదని అన్నారు. పరిగి ఎమ్మెల్యే చొరవ తీసుకోని మండల పరిధిలో ఇంకో నేషనల్ బ్యాంకు బ్రాంచ్‌ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేసి మండల ప్రజల సమస్యలు తీర్చాలని పేర్కొన్నారు.



వృద్ధురాలిని వాహనంలో బ్యాంకుకు తీసుకెళ్తున్న దృశ్యం

# బీటీ రోడ్డు పనులు ప్రారంభం



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 8): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ నుంచి మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూర్ అయింది. మంగళవారం మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య తదితరులు రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో డబుల్ రోడ్డు మంజూరైందని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు పెద్దపీట

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● 45 మంది లబ్ది దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః
మండల పరిధిలోని వివిధ గ్రామలలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన యాలాల్,పెద్దేముల్ మండలాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు దాదాపు రూ 14,00,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా ఉండి, భరోసాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, యాలాల మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ దేవనూర్ పెద్ద పులి కాసిం, నర్సింహ, యాలాల స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు వీరేశం, లబ్ధిదారులు వివిధ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● దోమ కాంగ్రెస్ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08)ః పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని పాలేపల్లి, ఖమ్మం నాచారం మైలారం మల్లేపల్లి గ్రామాల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు సబ్సిడీ ధ్రువపత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. 6 గ్యారంటీలో భాగంగా ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రైతు సంక్షేమం కోసం రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కొన్ని కారణాల వల్ల రుణమాఫీ కాని రైతులకు త్వరలోనే మాఫీ వర్తించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల మాఫీ తప్పకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, రాములు నాయక్, రామచంద్ర రెడ్డి, మొగులయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాజు నాయక్,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో 83 మంది నూతన ఉపాధ్యాయులకు నియామకాలు

● నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత ● మల్కాజిగిరి స్కూల్లో రిపోర్ట్ చేయాలి ● డి.ఈ.ఓ విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08)ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేత నేడు ఎల్బీ స్టేడియం హైదరాబాద్ లో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా... జిల్లాలో ఉపాధ్యాయుల నియామకాలకు సంభందించి 109 పోస్టులకు గాను 83 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్టు జిల్లా విద్యా శాఖ అధికారి ఐ. విజయ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల అక్టోబర్ 9న హైదరాబాద్‌లోని లాల్ బహద్దూర్ స్టేడియంలో సాయంత్రం 4 గంటలకు నియామకాలు పత్రాలు ప్రధానం చేయనున్నారని డి.ఈ.వో వెల్లడిస్తూ, జిల్లా నుంచి డి.ఎస్.సి లో ఎంపికైన అభ్యర్థులను ఉదయం 10 గంటలకు అక్కడికి తరలించనున్నట్టు పేర్కొన్నారు. అందువల్ల ఎంపికైన అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మల్కాజిగిరిలో రిపోర్ట్ చేయాలని డి.ఈ.వో విజయ కుమారి ఆదేశించారు. అభ్యర్థులు సభ కు హాజరయ్యేందుకు రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు కూడా ఆమె ప్రకటించారు. అభ్యర్థులు తప్పని సరిగా ఈ కార్యక్రమానికి హజర్ కావాలని డిఇవో సూచించారు.

# సొంత జిల్లా అని చెప్పుకోవడం కాదు

● సీఎంకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని తెలంగాణ మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ కీర్తిశేషులు కోస్నం లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మాజీ జడ్పీటీసీ కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విధ్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఉద్యో గాలను చేరుకునేలా ఇప్పటినుండే లక్ష్యం పెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో రెసిడెన్షియల్ స్కూలు తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరిగిందన్నారు. నేడు సంక్షేమ హాస్టల్ ల్లలోని విద్యార్థులు సమస్యలతో రోడ్లపైకి వచ్చిన దుస్థితి ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాగా చెప్పుకునే వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ సబితా ఆనంద్, టిడబ్ల్యూ ఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రత్ పటేల్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎంపీపీ చంద్రకళ కమల్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్,అనంత్ రెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ చంద్రమౌళి, తరిగోపుల తాజా మాజీ సర్పంచ్ విశాల వెంకటరామిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ రాజగుప్త, గ్రామ కమిటీ అధ్యక్షులు యాత్ర గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,పిఎసిఎస్ డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం.

# జిల్లాలో అక్టోబర్ నెల సదరం క్యాంపులు నిర్వహిస్తున్నాం...

● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (అక్టోబర్08): జిల్లాలోని వికలాంగులకు అక్టోబర్ మాసమునకు సంబంధించి సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు అక్టోబర్ 10న శారీరక అంగవైకల్యం గల(ఓహెచ్) 60 మందికి, 14 న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్ మరియు ఎంఐ) 50 మందికి,24 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60 మందికి, 28 న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్ మరియు ఎంఐ) 50 మందికి,30 న వినికిడి లోపం గల (హెచ్ఐ) 60 మందికి క్యాంపులు నిర్వహించి పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

అదేవిధంగా వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అక్టోబర్ 10 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60 మందికి, 18న చూపులేని(విఐ) 50 మందికి,24 న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్ మరియు ఎంఐ) 50 మందికి,29 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇదివరకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారితో సహా 500 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# వృద్ధురాలి మెడలో తులం బంగారు ఆభరణాలు ఛోరీ

● వృద్ధురాలిని మాటల్లో దింపి మెడలోని తులం బంగారు పత్తీలు అపహరించిన గుర్తుతెలియని కోళ్ళ రవాణా వాహన డ్రైవర్ ● సిసి కెమెరాలు పరిశీలించి, సిసిఎస్ బృందంతో సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఏసిపి రాజు, సిఐ జగదీష్
● చైన్ స్నాచింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ జగదీష్ వెల్లడి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు

మాడ్గుల, మేజర్న్యూస్ (అక్టోబర్ 08): దసరా పండుగ నేపథ్యంలో ఇంటిముందు అలుకుపెట్టుకునే ఎర్రమట్టి కొరకు వెళ్తున్న 70యేండ్ల వృద్ధురాలిని మాటల్లో దింపి ఆమె మెడలోని తులం బంగారు ఆభరణాలను కోళ్ళ రవాణా వాహన డ్రైవర్ దొంగిలించి పరారైన ఘటన ఈనెల 7న మధ్యాహ్నం 3గంటల సమయంలో మండల పరిధిలోని పాత బ్రాహ్మణపల్లిలో చోటుచేసుకుంది.



దొంగతనం జరిగిన ప్రదేశంలో వివరాలు తెలుసు కుంటున్న సి.ఐ జగదీష్

మాడ్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ తెలిపిన వివరాల మేరకు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెల్ల లింగమ్మ (70) అనే వృద్ధురాలు ఈనెల 7న తన ఇంటిముందు అలుకుపెట్టుకునేందుకు గ్రామసమీపంలోని ఇర్విన్ రోడ్డులో ఎర్రమట్టికి వెళ్తుండగా అదే దారిలో కోళ్ళ రవాణా చేసే గుర్తుతెలియని వాహన డ్రైవర్ వాహనం ఆపి సదరు వృద్ధురాలి వద్దకు చేరుకొని నీరు అందుబాటులో ఉన్న స్థలం కావాలని అడిగి మాటల్లో దింపి ఆమె మేడలో ఉన్న సుమారు తులం బంగారు పత్తిలను అపహరించుకొని పరారైనట్లు సి.ఐ వెల్లడించారు. ఈ మేరకు బాధితురాలి కుటుంబీకుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని మంగళవారం సీసీఎస్ బృందంతో కలిసి బ్రాహ్మణపల్లి, ఇర్విన్ గ్రామ కూడల్లలోని సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగిందని సి.ఐ జగదీష్ వివరించారు.సంఘటనా స్థలాన్ని ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి రాజు సందర్శించి దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకొని నిందితుడిని వీలైనంత త్వరగా అధుపులోకి తీసుకుంటామని వృద్ధురాలి కుటుంబీకులకు భరోసానిచ్చారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి, సి.ఐ సందర్శించిన సమయంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు జెల్ల యాదయ్యగౌడ్ (సి.ఎం), గ్రామస్థులు, పోలీస్ ఉద్యోగులు, బాధితురాలి కుటుంబీకులు ఉన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 08): దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్లోని శివాజీనగర్ కాలనీలో దుర్గాదేవి యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి పూజలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి. బీరప్ప, ఎక్స్. ఎంపిటిసి రాఘవరెడ్డి, కౌన్సిలర్ వందన, శ్వేత, లావణ్య, శైలజ, కో అప్షన్ మెంబర్ సిద్దప్ప, ఎక్స్ సర్పంచ్ నరేష్, రవికాంత్రెడ్డి, మాజీ వార్డు మెంబర్ రాజేశ్, శివరాంరెడ్డి, బిఆర్ అంబేద్కర్ సంఘం ప్రసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చొరవ

● ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్న్యూస్ (అక్టోబర్ 08) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవ చూపుతున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్పూర్లో మండల ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను పటిష్టం చేసే క్రమంలో ఇలాంటి కార్యక్రమాలకు ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, వివిధ కాలనీల వాసులు, ప్రభుత్వ స్కూళ్ల టీచర్లు, ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



నవాబుపేట్,మేజర్న్యూస్(అక్టోబర్ 08):నవాబ్పేట్ పీఎస్ పరిధిలోని గుబ్బడి ఫతేపూర్ గ్రామంలో ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న ఐదు కింటల్స్ పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నింధితులపైన నవాబ్పేట్ పిఎస్లో కేసు నమోదు చేశారు.

# కిష్టాపూర్లో కబడ్డి టోర్నమెంట్





దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): దోమ మండల పరిధిలో కిష్టాపూర్ గ్రామంలో సుల్తాన్పూర్ జయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కుమారుడు నిరంజన్ గౌడ్ కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... నేటి ఒడిదుడుకుల కాలంలో క్రీడలు ఎంత అవసర మని అన్నారు. ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ శేఖరయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేషారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన...

● డిఆర్డిఓ శ్రీనివాస్



అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న డిఆర్డిఓ.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో పూర్తిచేసిన పనులను డిఆర్డిఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద పూర్తి చేసిన పనులను ఎంపీడీవో రామకృష్ణ నాయకతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన



మంచినీటి శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న డిఆర్డిఓ.

మాట్లాడుతూ... నాణ్యతతో పూర్తి చేసిన వారికి సరైన బిల్లులు చెల్లిస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ... మిషన్ భగీరథ నీరును సకాలంలో ప్రజలకు సరఫరా చేయాలన్నారు. గ్రామాలలో నెలకొని ఉన్న వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, ఏఈ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై కేసు నమోదు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):యువతిపై అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై కేసు నమోదు చేసిన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం... కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామానికి చెందిన రఘు(24) అనే యువకుడు సోమవారం సాయంత్రం సమయంలో పశువులు కాస్తున్నక్రమంలో అదేగ్రామానికి చెందిన యువతి(22)పై అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమే ప్రతిఘటించింది. కాగ ఇంటికి వెళ్ళిన ఆమే విషయాన్ని కుటుంబీకులకు తెలపగా మంగళవారం కుటుంబీకులు కుల్కచర్ల పోలీస్టేషన్ లో నిందితుడు రఘుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

# అన్నం పరబ్రహ్మ స్వారూపిని

## సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 08) : అన్నం పరబ్రహ్మ స్వరూపినని ఘట్‌కేసర్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రి దేవి ఆలయంలో మంగళవారం స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి ప్రారంభించారు. అంతకుముందు మహాకాళిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ గాయత్రీ దేవి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అన్ని దానాలకన్న అన్నధానం ఎంతో గోప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, ఉమశంకర్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, తిలక్ నాయక్, సంతోష్ నాయక్, కార్తిక్ పంతులు, కౌశిక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బోయపల్లి సత్తిరెడ్డి, కొండల్ రెడ్డిలు.

# ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులను అభినందించిన ఎస్పీ



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 08):షాద్‌నగర్‌లోని గ్రీన్‌పార్కు ఫంక్షన్‌హాల్లో ఈగల్ కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో కొడంగల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థినులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో విద్యార్థినులను అభినంధించారు.

ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులకు

# వేతనాలు చెల్లించాలి

● బీజేపీ బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేశగిరి రావు



మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు దసరా పండుగను పరిగనలోకి తీసుకుని పండుగ లోపు జీతాలు చెల్లించి న్యాయంచేయాలని బీజేపీ బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేశగిరి రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సకాలం లో వేతనాలు అందక సతమతమౌతున్నారని అన్నారు. ఈసారైనా వేతనాలు సకాలంలో చెల్లించి వారి కుటుంభాల్లో దసరా పండుగను సంతోషంగా జరుపుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కొత్తపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08): దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన దుర్గ మాతనవరాత్రి ఉత్సవాల భాగంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బొంగు మల్లేష్,వెంకట్రాములు, లింగయ్య,ఆంజనేయులు,దోమ నర్సింలు, మహేష్, శ్రీను, శివ, గోపాల్, భజన భక్త మండలి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న శరత్ కుమార్ రెడ్డి



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08):

దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన సాలేటి రాములు మంగళవారం నాడు ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి కుటుంబ సభ్యులను కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జీడి లింగయ్య, దోమ నర్సింలు,వడ్డే సారంగి, శ్రీనివాస్,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికా బతుకమ్మ పండగా

● మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి




బతుకమ్మను పేర్చుతున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 08) :

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతికా అయిన బతుకమ్మ పండగను ప్రతి అడబిడ్డ ఆనందగా జరుపుకోవాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్‌సింగారం గ్రామంలోని తన నివాసంలో మంగళవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా తన సతీమణి చంద్రకళతో కలసి తీరొక్క పూవ్వులతో బతుకమ్మను పేర్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మహిళలు ఏడాదికొక్క సారి వారం రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ సంబరాలను చిన్న పెద్దా తేడాలేకుండ ఆడబిడ్డలు అందరు పాల్గొని బతుకమ్మ ఆడుతారని, ఇది తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పుతుందని అన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ,ఈ పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, జితేందర్, కాలనీ వాసులు రామాంజనేయరెడ్డి,రాఘవరావు, అశోక్ సంపత్ రెడ్డి, మాణిక్ రెడ్డి వేంకటేశ్వర శర్మ , బస్వేశ్వరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రోత్సవాలు

## ★ఎంపిడిఓ కుసుమమాధూరి, గడ్డం ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08):ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆమనగల్లు పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని మంగళవారం ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి, గడ్డం ప్రసాద్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతను ఉత్సవకమిటి సభ్యులు, పద్మశాలీ సంఘం నాయకులతో కలిసి వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కుసుమమాధూరి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, పద్మశాలీ సంఘం నాయకులు ఎంగలి బాలకృష్ణ, మామిడిశెట్టి రవి, అప్పి, యాదగిరి, ఎంగలి రమేష్, శ్రీధర్, చెరుకు రవి, వెంకటేష్ , మహేష్ , ఏలె నిరంజన్,వెంకటేశ్వర్లు మహిళ భక్తులు అలివేలు, శ్రీలత, ఎంగలి రమ్యశ్రీ, లీలావతి, సుజాత, పెంటమ్మ, స్వాతి, సువర్ణ, జంగమ్మ, సుమతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సుత్తితో దాడి చేసి భార్యను హతమార్చిన భర్త

## - హత్య అనంతరం పోలీసులకు లొంగిపోయిన నిందితుడు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : నార్సింగి పోలీసుస్టేషన్‌లో దారుణ హత్య చోటుచేసుకుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డి మాట్లాడుతూ.. గండిపేట్ మండల హైదర్‌షాకోట్ మాధవీనగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్, కృష్ణవేణి (32)లు దంపతులు. వీరికి కుమారుడు ఉదయ్, కూతురు వైష్ణవి సంతానం. కాగా ఇరువురి మధ్య వివాదం కొనసాగుతుంది. మంగళవారం తెల్లవారుజామున శ్రీనివాస్ కృష్ణవేణిని సుత్తి తీసుకొని విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో కృష్ణవేణి అక్కడికక్కడే మృతి చెందింది. హత్య అనంతరం శ్రీనివాస్ పోలీసులకు లొంగిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# ప్రజల కోసమే పోలీసులు

## - నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : పోలీసులు ప్రజల కోసమేనని నార్సింగి పోలీసు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డి అన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం నార్సింగి ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీస్ వాలీబాల్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఖానాపూర్ నుంచి రెండు టీంలు, అజీజ్‌నగర్ నుంచి ఓ టీం, వట్టినాగులపల్లి నుంచి టీం చొప్పున మొత్తం నాలుగు టీంలు ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. అజీజ్‌నగర్ టీం గెలుపొందగా, వట్టినాగులపల్లి టీం రన్నర్‌గా నిలిచింది. బెస్ట్ ప్లేయర్‌గా అజీజ్‌నగర్ నుంచి శేఖర్ నిలిచాడు. విన్నర్ టీంకు తెలంగాణ పోలీసు తరపున షీల్డ్, రూ. 8 వేల నగదు బహుమతి, రన్నర్ టీంకు షీల్డ్‌తో ఆటు రూ. 5 వేల నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా టీంల సభ్యులు ఏ.రాజేష్, ఏ.శేఖర్, డి.వినయ్, ఏ.సాయి, మనోజ్, మహేష్, దేవ, సామ్సన్, అర్జున్, తరుణ్, సందీప్, అభి, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట సరుకులు కొంటున్నార...? జర జాగ్రత్త సుమా..!

## ★బిల్ చేసుకుని అమౌంట్ కట్టండి ★మోసాన్ని బహిర్గతం చేసిన వినియోగదారుల ఫోరం





కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 08): పెద్ద షాపింగ్ మాల్స్, మార్టులు వినియోగదారులు నట్టేట ముంచుతున్నారు. పండుగ పూట సరుకులకని వెలితే ఒక వస్తువు తీసుకుంటే నాలుగు వస్తువులకు బిల్లులో అమౌంట్ వేసి వసూలు చేస్తున్నారు. ఇ లాంటి మోసం డిమార్ట్‌లో వెలుగు చూసింది. వినియోగదారుల ఫోరం మహేశ్వరం ఇంచార్జీ తాళ్ల అంజయ్యకు ఎదురైన అనుభవంతో బహిర్గతమయింది. ఈసందర్భంగా అంజయ్య మంగళవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. మార్ట్‌లలో మోసాలు జరుగుతున్నాయి ఎవరిని నమ్మవద్దని సూచించారు. పండుల వేల ఇంట్లోకి కావల్సిన సరుకులను పేరు మోపిన మార్కెట్‌లలో తెచ్చుకుంటాము కానీ బిల్‌చెక్ చెక్ చేసుకునే అంత ఓపిక టైం ఉండక పోవడంతో మాల్స్ వినియోగదారులకు బనామి బిల్స్ వేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. 5 వ తేది శనివారం రాత్రి స్వయంగా మలక్‌పేట్ డిమార్ట్‌లో షాపింగ్‌లో సరుకులు కొనుగోలు చేశానని, అందులో బియ్యం ధర 55 రూపాయలు ఉండగా, శనగపప్పు ధర 87 రూపాయలు, కేజీ బియ్యం 55 రూపాయలకు 6.610 కేజీలకు రూ. 363.55 అవుతుందని కానీ శనగపప్పుకు 87 వేసి 557.07 బిల్లు తీసుకున్నానని, తీరాఇంటికి వెళ్లి బిల్లును చూస్తే బియ్యం సరుకుపై 211.53 పైసలు అదనంగా తీసుకున్నట్లు స్పష్టంగా తెలిసింది. దీనితో మోసపోయానని ఇట్టి విషయంపై వెంటనే డిమార్ట్‌కు వెళ్ళి బిల్లు,సరుకులు చెక్ చేయగా 211.53 రూపాయలు ఎక్కువ తీసుకున్నట్లు తేలి పోయిం దన్నారు. వెంటనే డ్యూటీలో ఉన్న ఇంచార్జీ సాయికుమార్ స్పందించి తప్పు ఒప్పుకుని తిరిగి రావల్సిన డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి రద్దీ వేళలలో కావల్సి చేస్తున్నారా..? లేక సిబ్బంది పొరపాటు చేస్తున్నారా డిమార్ట్ యాజమాన్యం తెలుసుకోవల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు.నమ్మకంతో సరకులు కొనుగోలు చేస్తే వినియోగదారులను మోసం చేయడం ఎంత వరకు సమజసంమని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను అరికట్టడానికే తెలంగాణ వినియోగదారుల ఫోరం సంస్థ ఏర్పాటు అయిందని అంజయ్య తెలిపారు. సంస్థ సభ్యులు అనునిత్యం సమాజంలో జరుగుతున్న చిన్న చిన్న పొరపాట్లను ఎత్తిచూపి సరిదిద్దేందుకు వినియోదారుల ఫోరం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. చిన్నచిన్న తప్పులు జరుగుతుంటే మనకెందుకులే అని యాజమాన్యం దృష్టికి తీసుకరాకపోతే వినియోగదారులు చాల నష్ట పోవల్సివస్తుందని, ఇలాంటి నష్టం వాటిల్లకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు వినియోగదారులు స్పందించి చెక్ చేసుకుని బిల్లు చెల్లించాలని, మరో సారి మనం తీసుకున్న సరులు సరిగా ఉన్నాయా లేవా అని సరిచూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంజయ్య అన్నారు.

# హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ విజయం

## ★సంబరాలు చేసుకున్న మామిడిపల్లి బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):హర్యానా శాసనసభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడంతో మామిడిపల్లి గ్రామంలో బీజేపీ బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పేరమోని నరేష్ యాదవ్ అధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, సంబరాలు చేసుకున్నారు.బీజేపీ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ నయీం (అడ్వకేట్) మాట్లాడుతూ. హర్యానాలో ఎనలేని విధంగ మంగళవారం 3వ సారి హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి పార్టీ పైనా నమ్మకంతో హర్యానా ప్రజలు గెలిపించారు. అటు కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వం పైనా భారత ప్రజలు నమ్మకంతో ఉన్నారన్నారు. అందుకే మన భారతదేశం ప్రపంచంలోనే ఒక విభిన్న శక్తిగా ముందుకు సాగుతుందని నయీం గుర్తుచేసారు.అలాగే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లో బీజేపీ పార్టీ గెలిచి బీజేపీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జి గణేష్ గౌడ్,కే రంగనాథ్, జీ పద్మారావు, ఏ యాదగిరి, పురుషోత్తం, ఏ అర్జున్, సదానందం, సుభాష్, రవి, శ్రీశైలం, గ్రామ బీజేపీ యువమోర్చా, వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి చక్రతీర్థం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారి చక్రతీర్థం వైభవంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగి, మంగళవారంతో ముగిసాయి. ప్రధాన అర్చకుడు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం బాల భోగం, ఆవాహనము, మహా పూర్ణాహుతి నిర్వహించారు. 11 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకెళ్లి అభిషేకం నిర్వహించి, చక్రతీర్థం నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఈవో మురళీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం నిర్వహించిన ధ్వజా అవరోహణంతో ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో దాత దామోదర్ సచిన్ సోని, నాయకులు లాల్ సతీష్ గౌడ్, అదిల్ల జంగయ్య, లాల్ శేఖర్ గౌడ్, సి చెన్నయ్య, కళ్లెం నరేష్ గౌడ్, జి.శేఖర్ ముదిరాజ్, ఏ.నరేందర్, ఎలిగేపల్లి అనిత, రాధిక, గుర్జని శ్రీనివాస్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, ఎం.భాస్కర్, సూర్ రెడ్డి శ్రీను రెడ్డి పాల్గొన్నారు.

# పేదరికం వెంటాడినా పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడు

**★డిఎస్సీలోప్రభుత్వ ఉపాధ్యాయుడి ఉద్యోగం సాధించిన కలకొండ గ్రామానికి చెందిన నాగిల్ల యాదయ్య**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08): మాడ్గుల మండలం కలకొండ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన నాగిల్ల ముత్తమ్మ, కృష్ణయ్య దంపతుల కుమారుడు నాగిల్ల యాదయ్య పేదరికం వెంటాడుతున్నా వెరవకుండ పట్టుదలతో కష్టపడి విద్యాభ్యాసం పూర్తిచేసి ఉపాధి కొరకు హైద్రాబాద్‌లోని ప్రభుత్వ హెల్త్‌సెంటర్‌లో కాంటాక్ట్ బేసిస్‌న అకౌంటెంట్‌గా పనిచేస్తూనే డిఎస్సీకి ప్రిపేర్ అయ్యాడు. తన పూర్వపు గురువు గజేందర్ ఆర్థిక తోడ్పాటుతో పాటు దిశానిర్ధేశంతో బి.ఇడి పూర్తి డిఎస్సీకి ప్రిపేరైన యాదయ్య ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వెలువరించిన డిఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అర్హత సాధించినట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యలుండి కూడ ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్న నిరుపేద యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిన డీఎస్సీతో మేలు చేకూరిందని తెలిపారు. డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అర్హత సాధించిన నాగిల్ల యాదయ్యతో పాటు ఆయన కుటుంబీకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని రవీందర్‌రెడ్డి వివరించారు.

# దుర్గాభవానీ ఉత్సవాలకు ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ రూ. 10వేల విరాళం

**★ఉత్సవకమిటి సభ్యులతో కలిసి కుటుంబసమేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించిన ఏర్పుల**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08):మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని మంగళవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతకు కుటుంబీలు, ఉత్సవకమిటి సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవాలకు తనవంతుగా 10వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా ఆర్కపల్లిలో దేవీశరన్నవరాత్రోత్సవాలను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత దీక్షా భక్తులు యాచారపు కాటంరాజుగౌడ్, యాచారపు బిక్కుగౌడ్, దండు కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# దుబ్బగుట్టలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం







ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 08): పట్టణ సమీపంలోని దుబ్బగుట్టపై మంగళవారం గుర్తు తెలియని (35 యేండ్ల వయసు గల కుళ్లిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. సదరు వ్యక్తి మృతదేహం ప్రక్కన మద్యం బాటిల్, పురుగుల మందు డబ్బా, ఒక వాటర్ బాటిల్ ఉండడంతో మృతుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. మృతుని తలక్రింద ఉన్న బ్యాగులో చీరలు, కార్పెంటర్ పనులకు ఉపయోగించే వస్తువులు ఉన్నట్లు ఆయన వివరించారు. సంఘటన స్థలాన్ని ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వెంకటేష్ పేర్కొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి పూజలో దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 08):మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జై మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి ఆహ్వానం మేరకు, దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని,అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి కృప కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క భూపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవి కుమార్, కౌన్సిలర్ యాదగిరి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్, కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండడ సతీష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08) : ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించిన మహనీయుడు మాజీ వార్డు సభ్యుడు, మాజీ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండడ సతీష్‌కుమార్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. ఇటివల గుండడ సతీష్ మృతి చెందడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ మేరకు వారు గుండడ సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండడ సతీష్‌కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ, మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, రాందాస్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, సాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ సన్నిధిలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**★సత్కరించి స్వాగతం పలికిన కాంగ్రెస్ సీనియర్‌నేత జవహర్‌లాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హీరాసింగ్ నాయక్‌లు**




కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 08): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్‌లు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గర్భగుడలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తులసిరామ్ నాయక్, రాము, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయతో చల్లగా ఉండాలి

**– ఆలయ దర్మకర్త అందె మోహన్**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు08) : అమ్మ వారి దయ వల్ల ప్రజలంతా సంతోషంగా ఉం టారని, శరన్న వరా త్రులలో అమ్మవారిని భక్తితో కొలుచుకోవటం ద్వారా కోరిన కోర్కెలు నెర వేరతాయని యువ జన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బం గారు మైసమ్మ ఆలయ ధర్మకర్త అందెమోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న బంగారు మైసమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల్లో దైవచింతన, భక్తిభావం పెంపొందించుకోవాలని, దేవున్ని పూజించడం ద్వారా మానసిక ప్రశాంతత సొంతం చేసుకున్న వారవుతామన్నారు. అనంతరం యువనాయకులు ఏ మధు, పులిమామిడి రాజేశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లడ్డూ యాదవ్, ప్రదీప్ ముదిరాజ్, రాజేశ్, నాగరాజు, సాయిరామన్, శంకర్, మనోజ్, అజయ్, అబిలాష్, శ్రీకాంత్, మంజునాథ్, రామస్వామి, రంజన్, సాయికిరణ్, హరీష్, వినయ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 08): ఆమనగల్లు పట్టణంలో ఆమనగల్లు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ క్రీడా దుస్తులు పంపిణీ చేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. క్రీడాకారులకు ప్రతి ఒక్కరు చేయూత నందించి అండగా నిలిచి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడాకారులు టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకొని తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థానాలని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మరకత సోమేశ్వరుడిని దర్శించుకున్న సిబిఐటి ప్రిన్సిపాల్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 8) శంకర్పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో నెలకొన్న మరకత సోమేశ్వర ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ వెంకట నరసింహులు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు ,అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకునే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ,గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గోపాల్, ఆల్ ఇండియా ప్రచారక్ దయాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట నర్సింలు దంపతులను ఘనంగా సన్మానించారు.